# ద్రావణాలు

ప్రధానాంశాలు:

- ద్రావణం నిర్వచనం
- ద్రావణాల్లోని రకాలు
- ద్రావణీయత
- గాఢత
- భారశాతం
- ఘనపరిమాణ శాతం
- మొలారిటీ
- మోల్ భాగం
- నీటిలో పదార్థాల అయనీకరణం

ద్రావణం నిర్వచనం:

- రెండు లేదా అంతకంటేఎక్కువ పదార్థాల సజాతీయ మిశ్రమాన్ని 'ద్రావణం' అంటారు.
  **ఉదా:** ఉప్పు ద్రావణం, చక్కెర ద్రావణం మొదలైనవి.

ద్రావితం:

- ద్రావణంలో సాపేక్షంగా తక్కువ పరిమాణంలో ఉన్న పదార్థాన్ని 'ద్రావితం' అంటారు.

ద్రావణి:

- ద్రావణిలో సాపేక్షంగా ఎక్కువ పరిమాణంలో ఉన్న పదార్థాన్ని 'ద్రావణి' అంటారు. ఉదా: 2 గ్రా. కాపర్ సల్ఫేట్‌ను 50 మి.లీ. నీటిలో కరిగిస్తే ఏర్పడ్డ ద్రావణంలో ద్రావితం కాపర్ సల్ఫేట్, ద్రావణి నీరు.
- **అనుఘటకాలు సమాన పరిమాణంలో ఉన్నప్పుడు వాటి మోల్ సంఖ్యలను లెక్కించి ఎక్కువ మోల్‌లు ఉన్న అనుఘటకాన్ని ద్రావణిగా, తక్కువ మోల్‌లు ఉన్న అనుఘటకాన్ని ద్రావితంగా సూచిస్తారు.**

ద్రావణీయత

స్థిర ఉష్ణోగ్రత వద్ద 100 గ్రా. ద్రావణిలో కరిగే ద్రావిత గరిష్ఠ పరిమాణాన్ని 'ద్రావణీయత' అంటారు. ద్రావణీయత ఆధారంగా ద్రావణాలు 3 రకాలు. అవి..

1. **అసంతృప్త ద్రావణం:** ద్రావిత పరిమాణం ద్రావణీయత కంటే తక్కువగా ఉన్నప్పుడు ఆ ద్రావణాన్ని అసంతృప్త ద్రావణం అంటారు. ఇది అత్యంత స్థిరమైన ద్రావణం.
2. **సంతృప్త ద్రావణం:** ద్రావిత పరిమాణం, ద్రావణీయతకు సమానమైనపుడు ఆ ద్రావణాన్ని సంతృప్త ద్రావణం అంటారు.
3. **అతి సంతృప్త ద్రావణం:** ద్రావిత పరిమాణం ద్రావణీయత కంటే ఎక్కువైనపుడు ఆ ద్రావణాన్ని అతి సంతృప్త ద్రావణం అంటారు. ఇది అస్థిరమైన ద్రావణం.

ద్రావణీయతను ప్రభావితం చేసే అంశాలు:

- ద్రావణీయత ద్రావిత స్వభావం, ద్రావణి స్వభావం, ఉష్ణోగ్రత, పీడనాలపై ఆధారపడి ఉంటుంది.

ద్రావణి, ద్రావితాల స్వభావం:

- ధృవ సమ్మేళనాలు ధృవ ద్రావణిలలోను, అధృవ సమ్మేళనాలు అధృవ ద్రావణిలలోను కరుగుతాయి.
  **ఉదా:** కాపర్ సల్ఫేట్ నీటిలో కరుగుతుంది. కాని కిరోసిన్‌లో కరగదు. అలాగే నాఫ్తలీన్ కిరోసిన్‌లో కరుగుతుంది. కాని నీటిలో కరగదు.

ద్రావణాలలోని రకాలు:

- ద్రావితం, ద్రావణిల భౌతికస్థితి ఆధారంగా ద్రావణాలను 9 రకాలుగా వర్గీకరించారు..

| వ. సం. | ద్రావితం, ద్రావణిల స్థితి | ద్రావితం | ద్రావణి | ఉదాహరణ |
|---|---|---|---|---|
| 1. | వాయువులో వాయువు | వాయువు | గాలి | $N_2+O_2$ |
| 2. | వాయువులో ద్రవం | ద్రవం | వాయువు | గాలిలో తేమ |
| 3. | వాయువులో ఘనం | ఘనం | వాయువు | గాలిలో కర్పూరం, గాలిలో అయోడిన్ ఉత్పతనం |
| 4. | ద్రవంలో వాయువు | వాయువు | ద్రవం | సోడా |
| 5. | ద్రవంలో ద్రవం | ద్రవం | ద్రవం | నీరు, ఆల్కహాల్‌ల మిశ్రమం |
| 6. | ద్రవంలో ఘనం | ఘనం | ద్రవం | చక్కెర ద్రావణం, ఉప్పు ద్రావణం మొదలైనవి |
| 7. | ఘనంలో వాయువు | వాయువు | ఘనం | Oclution of $H_2$ in Pd/Pt |
| 8. | ఘనంలో ద్రవం | ఘనం | ఘనం | పటిక ద్రావణం |
| 9. | ఘనంలో ఘనం | ఘనం | ఘనం | లోహ మిశ్రమాలు |

ఉష్ణోగ్రత:

- $NaNO_3$, $KNO_3$, KOH, $NH_4Cl$ వంటి పదార్థాల ద్రావణీయత ఉష్ణోగ్రత పెరిగినపుడు పెరుగుతుంది.
- NaCl వంటి పదార్థాల ద్రావణీయత ఉష్ణోగ్రత పెరిగినపుడు మారదు.

* $Ce_2(SO_4)_3$ వంటి పదార్థాల ద్రావణీయత, ఉష్ణోగ్రత పెరిగినపుడు తగ్గుతుంది.

**పీడనం:**

* కొన్ని వాయువుల ద్రావణీయత పీడనంతోపాటు పెరుగుతుంది.
  **ఉదా:** సోడానీరు,(కార్బోనిక్ ఆమ్లం)

## గాఢత

* ''ప్రమాణ ఘనపరిమాణం ఉన్న ద్రావణంలో ఉన్న ద్రావిత పరిమాణాన్ని 'గాఢత' అంటారు. గాఢతను భారశాతం, ఘనపరిమాణ శాతం, మొలారిటీ, మోల్ భాగం, మొలాలిటీ, నార్మాలిటీ, ఫార్మాలిటీ వంటి వాటి ద్వారా సూచించొచ్చు. ప్రస్తుతానికి మొదటి నాలుగు పరిశీలిద్దాం..

**a. భారశాతం (W%):** 100 గ్రా. ద్రావణంలో కరిగి ఉన్న ద్రావిత భారాన్ని (గ్రాముల్లో) భారశాతం అంటారు.

$$\text{భారశాతం} = \frac{\text{ద్రావిత భారం}}{\text{ద్రావణం భారం}} \times 100$$

**b. ఘనపరిమాణశాతం (V%):** 10 మి.లీ. ద్రావణంలో కరిగిఉన్న ద్రావిత ఘనపరిమాణాన్ని (మి.లీ.ల్లో) ఘనపరిమాణం అంటారు.

$$\text{ఘనపరిమాణ శాతం} = \frac{\text{ద్రావిత ఘనపరిమాణం}}{\text{ద్రావణం ఘనపరిమాణం}} \times 100$$

**c. మొలారిటీ (M):** ఒక లీటర్ ద్రావణంలో కరిగిఉన్న ద్రావితపు మోల్‌ల లేదా గ్రామ్ మోల్‌ల సంఖ్యను మొలారిటీ అంటారు.

$$\text{మొలారిటీ} = \frac{\text{ద్రావిత మోల్ సంఖ్య}}{\text{ద్రావణం ఘనపరిమాణం లీటర్లలో}}$$

**(లేదా)**

$$\text{మొలారిటీ} = \frac{\text{ద్రావిత భారం}}{\text{ద్రావిత గ్రామ్ అణుభారం}} \times 1000$$

* మొలారిటీ ఉష్ణోగ్రతపై ఆధారపడి ఉంటుంది. దీని ప్రమాణాలు మోల్/లీటర్

**d. మోల్ భాగం (X):** ద్రావణంలో ఉన్న ఘటక మోల్ సంఖ్యకు, ద్రావణంలో ఉన్న మొత్తం మోల్స్ సంఖ్యకు ఉన్న నిష్పత్తిని మోల్ భాగం అంటారు.

$$\text{మోల్‌భాగం} = \frac{\text{ఘటక మోల్‌ల సంఖ్య}}{\text{ద్రావణంలో ఉన్న అన్ని ఘటకాల మొత్తం మోల్స్ సంఖ్య}}$$

**నీటిలో పదార్థాల అయనీకరణం:**

* పదార్థాలు కరిగి అయానులనిచ్చే ప్రక్రియను అయనీకరణం అంటారు.
* అయనీకరణం చెందే పదార్థాలు విద్యుద్వాహకాలుగా ప్రవర్తిస్తాయి.
* నీటిలో పూర్తిగా అయనీకరణం చెందే పదార్థాలను బలమైన విద్యుద్విశ్లేష్యాలు అంటారు.
  **Ex:** $NaCl$, $KCl$, $CaCl_2$, $NaNO_3$ etc.
* నీటిలో పాక్షికంగా అయనీకరణం చెందే పదార్థాలను బలహీన విద్యుద్విశ్లేష్యాలు అంటారు.
  **Ex:** $CH_3COOH$, $NH_4OH$ etc.
* నీటిలో అయనీకరణం చెందని పదార్థాలను అవిద్యుత్ విశ్లేష్యాలు అంటారు.
  ఉదా : గ్లూకోజ్, సుక్రోజ్ మొదలైనవి.
* బలహీన విద్యుద్విశ్లేష్యాలను విలీనం (dilution) చేస్తే అయనీకరణం పెరుగుతుంది. అలాగే ఉష్ణోగ్రతను పెంచితే అయనీకరణం పెరుగుతుంది.

## ముఖ్యమైన ప్రశ్నలు

### 4 మార్కులు

1. 0.1M గాఢత ఉన్న సోడియం కార్బోనేట్ జల ద్రావణాన్ని తయారుచేసే విధానాన్ని వర్ణించండి?
2. మొలారిటీ అంటే ఏమిటి? 250 మి.లీ. సోడియం కార్బొనేట్ జల ద్రావణంలో 2.12 గ్రా సోడియం కార్బొనేట్ ఉన్నట్లయితే ఆ ద్రావణపు మొలారిటీ లెక్కించండి?

### 2 మార్కులు

1. మొలారిటీ, మోల్‌భాగాలు నిర్వచించి, సూత్రాలు రాయండి?
2. గాఢత, ద్రావణీయతలను నిర్వచించండి?

### 1 మార్కు

1. ద్రావితం అంటే ఏమిటి?
2. ద్రావణి అంటే ఏమిటి?
3. ధృవ ద్రావణి, అధృవ ద్రావణిలకు ఉదాహరణలివ్వండి?
4. భారశాతం నిర్వచించండి?
5. ఘనపరిమాణ శాతం నిర్వచించండి?

### సమస్యలు

1. 750 మి.లీ. 0.4 M సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణంలో ఉన్న NaOH మోల్‌ల సంఖ్యను లెక్కించండి?
2. $NaCl$ జలద్రావణం భారశాతం 10, ద్రావణం భారం 150 గ్రాములు అయితే $NaCl$ భారాన్ని లెక్కించండి?
3. 4 గ్రాముల NaOH ని 16.2 గ్రా. నీటిలో కరిగించగా ఏర్పడ్డ

W